❖•❖•❖ 38 ❖•❖•❖

# ఇద్దరు దొంగల నడుమ

*“మరియు కుడివైపున ఒకడును ఎడమ వైపున ఒకడును ఇద్దరు బందిపోటు దొంగలు ఆయనతో కూడ సిలువవేయబడిరి. ఆయనతో కూడ సిలువవేయబడిన బందిపోటు దొంగలును ఆలాగే ఆయనను నిందించిరి” (మత్తయి 27:38, 44).*

లూకా మన ప్రభువు సిలువవేయబడుటను చిత్రీకరిస్తూ, “వారు కపాలమనబడిన స్థలమునకు వచ్చినప్పుడు అక్కడ కుడివైపున ఒకనిని ఎడమవైపున ఒకనిని ఆ నేరస్థులను ఆయనతో కూడ సిలువవేసిరి” అని చెప్పుచున్నాడు (లూకా 23:33). శుక్రవారంనాడు ముగ్గురు ఖైదీలను సిలువవేయుటకు ఎన్నుకొనుటలో, మెస్సీయాకు సంబంధించిన ఒక

పాత నిబంధన ప్రవచనమును ఆయన నెరవేర్చుచున్నాడని పిలాతు గుర్తించలేదు. “అతడు మరణమైనప్పుడు భక్తిహీనులతో అతనికి సమాధి నియమింపబడెను” అని యెషయా 53వ అధ్యాయం ప్రవచించుచున్నది (9ఎ వ.).

సిలువవేయబడిన తొలి క్షణాల్లో, రక్షకుని ఎగతాళి చేయుటకు ఇద్దరు దొంగలు ఏకమయ్యారు. ప్రధాన యాజకులు, ప్రజల పెద్దలు, సైనికులు, మరియు మార్గములో వెళ్లుచుండినవారు క్రీస్తును అపహసించుచుండగా, “ఆయనతో కూడ సిలువవేయబడినవారును ఆయనను నిందించిరి” (మార్కు 15:32బి). శ్రమనొందుచుండిన క్షణాలు పొడిగింపబడుచుండగా, ఇద్దరు దొంగలలో ఒకడు క్రీస్తు యొక్క ప్రవర్తన, మాటలు, మరియు హావభావలను జాగ్రత్తగా గమనించి ఆయనయందు విశ్వసించాడు. లూకా సువార్త ప్రకారము, రెండవ నేరస్థుడు “నీవు క్రీస్తువు గదా? నిన్ను నీవు రక్షించుకొనుము, మమ్మును కూడ రక్షించుము!” అనంటూ, యేసును నిందించుట కొనసాగించాడు (లూకా 23:39). క్రీస్తునందు విశ్వసించుటకు మొదలుపెట్టిన దొంగ వానిని గద్దించి యేసు పక్షాన ప్రతివాదించాడు. వాడు, “నీవు అదే శిక్షావిధిలో ఉన్నావు గనుక దేవునికి భయపడవా? మనకైతే యిది న్యాయమే; మనము చేసినవాటికి తగిన ఫలము పొందుచున్నాము గాని యీయన ఏ తప్పిదమును చేయలేదని” అనెను (లూకా 23:40, 41). సిలువవేయబడిన ఈ అగ్నిపరీక్షలో క్రీస్తు బయలుపర్చిన దోషరహితమైన స్వభావమును వాడు గమనించాడు. యేసు యొక్క నీతిమంతముచేత ప్రోత్సాహింపబడినవాడై, తనను తాను మరి ఎక్కువ నిజాయితీతో పరీక్షించుకొని, వాని పాపిష్ఠితనమును మరియు వాడు సిలువవేయబడుటలో గల న్యాయసమ్మతమును గుర్తించాడు. వాని ప్రక్కలో వ్రేలాడుచుండిన యేసు పరుపూర్ణత తప్పని నిరూపించలేకపోయాడు. వాడు యేసులో గమనించిన దానినిబట్టి వానిలో పుట్టుకొచ్చిన పశ్చాత్తాపము మరియు ఆత్మపరిశోధన వాడు రెండవ దొంగతో చేసిన సంభాషణ చేత రుజువయ్యాయి.

రెండవ దొంగతో మాట్లాడిన కొద్దిసేపటికి, తాను చేసిన తప్పు గురించి అనుతాపము చెందుచుండినవాడు బహూశా వాని తలను క్రీస్తు వైపునకు త్రిప్పిన తరువాత “యేసూ, నీవు నీ రాజ్యము లోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొనుము” అని పదే పదే పునరుక్తము చేసియుంటాడు (లూకా 23:42). నిరీక్షణతో కూడిన వాగ్దానమిచ్చుచూ యేసు వాని పట్ల ప్రతిస్పందించాడు. ఆయన “నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉండువని. నిశ్చయముగా నీతో చెప్పుచున్నాను” అని పలికాడు (లూకా 23:43). ఈ దొంగ నేపథ్యం మనకేమీ తెలియదు. వాడు మెస్సీయా రాకడలో విశ్వాసముంచిన యూదుడైయుండి కూడా తన విశ్వాసము నుండి పథభ్రష్టుడైనవాడై యుండవచ్చును. వాడు తన స్వంత ఇహలోక రాజ్యమును ఏర్పాటు చేసుకొనవలెనని ప్రయత్నించుచు తనను తాను నిమగ్నము చేసికొనియుండవచ్చును. వాడు దొంగతనము మరియు హత్య చేయుటకు ఏదో ఒక కారనముంటుంది; వాడు పాల్గొనుచుండిన తిరుగుబాటు కార్యకలాపములనుబట్టి పట్టబడి సిలువవేయబడు దండన విధించబడ్డాడు.

ఈ ఇద్దరు నేరస్థుల గూర్చి పరిశుద్ధ సత్యమేదము చెప్పుచున్నది తప్ప వారి విషయము మనకు దాదాపుగా ఏమీ తెలియదు. ఈ ఇద్దరు దొంగలలో ఒకని పేరు డైస్మాస్ అనియు రెండవ వాని పేరు జెస్టాస్ అనియు సాంప్రదాయము చెప్పుచున్నది. మత్తయి మరియు మార్కు కూడా వీరిని “బందిపోటు దొంగలు” అని సంబోధించారు (మత్తయి 27:38;

మార్కు 15:27). లూకా వారిని "నేరస్తులు" అని సంబోధించుచున్నాడు (లూకా 23:32), యోహానైతే మామూలుగా వారిని, "ఆయనతో కూడ సిలువవేయబడిన మొదటి వాడు మరియు రెండవవాడు" అని సంబోధిస్తున్నాడు (యోహాను 19:32). ఈ ఇద్దరు కూడ వానివాని సిలువపై క్రీస్తు కంటె ఎక్కువ సమయం జీవించారు; కానీ సాయం సమయము సమీపించుచుండిన కొలది, అది పస్కాను సిద్ధపరచు దినమైనందుచేత, వారు త్వరగా మరణించునట్లు వారి కాళ్లు విరుగగొట్టబడినవి. "కాబట్టి సైనికులు వచ్చి ఆయనతో కూడ సిలువవేయబడిన మొదటి వాని కాళ్లను రెండవాని కాళ్లను విరుగగొట్టిరి. వారు యేసు నొద్దకు వచ్చి, అంతకుముందే ఆయన మృతినొందియుండుట చూచి ఆయన కాళ్లు విరుగగొట్టలేదు" అని యోహాను వ్రాయుచున్నాడు (యోహాను 19:32, 33).

యేసు ఇద్దరు నేరస్థుల మధ్య సిలువవేయబడుట, సిలువ యొక్క ఈ కోణం, రక్షణ సందేశమును ఒక విశిష్టమైన విధానములో బహిర్గతము చేయుచున్నది.

*మొదటిదిగా, రక్షణ, అది దేవుని కృపావరమైనప్పటికిని, దానికి మానవుడు కొంత మేర్కైనా ప్రతిస్పందించవలసి యున్నదని మనము చూచుచున్నాము.* యేసుతో కూడ సిలువవేయబడినవారిలో ఒకడు యేసు నుండి ఒక రక్షణ వాగ్దానాన్ని పొందాడు, అయితే రెండవ వాడు పొందలేదు. ఎందువల్ల పొందుకొనలేదు? సమాధానం స్పష్టంగా అర్థమౌతూనే ఉన్నది. యేసు అనుగ్రహించుచుండిన కృపావరమును ఇద్దరిలో మాత్రమే అంగీకరించాడు. రక్షణ విధేయతతో కూడిన విశ్వాసమునుబట్టి కృపచేతనే కలుగుతుంది, అంతే గాని మానవుని నుండి ఎటువంటి ప్రతిస్పందన లేకుండా కృప ద్వారా కలుగదు. వాస్తవానికి ఆ ఇద్దరు దొంగలు కూడా రక్షణలోనికి వచ్చుటకు అవకాశములుండినవి, కానీ దేవుని కృపకు ఒక్కడు మాత్రమే విశ్వాసముతో ప్రతిస్పందించాడు.

*రెండవదిగా, అన్ని కాలములలోను అతి గొప్పదైన అవకాశమును మనము అంగీకరించకుండా నిరాకరింపవచ్చునని మనము చూచుచున్నాము.* అతడు ఒక సిలువ మీద వ్రేలాడుచుండినప్పటికిని, రక్షణను తిరస్కారముతో త్రోసివేసిన దొంగ యేసు ప్రక్కలోనే ఉండినందువలన రక్షణ పొందుకొనుటకు వానికి అతి గొప్ప అవకాశము అతి సమీపములో ఉండినది. వానికి బహు కొద్ది దూరములోనే కుమారుడైన దేవుడు, దైవత్వములోని రెండవ సభ్యుడు, మన పాపముల నిమిత్తమైన ప్రాయశ్చిత్తముగా తనను తాను అర్పించుకొనుటకు ఇహలోకమునకు ఏతెంచినవాడు, ఉండినాడు, రక్షణకు ఈ దొంగ ఉండినంత కంటె ఎక్కువ సమీపంగా వేరెవరునూ లేకుండిరి. రెండవ దొంగ యేసును విన్నవించుకొన్నట్లుగానే ఇతడు కూడా విన్నవించుకొనగలిగి యున్నట్లయితే, అప్పుడు యేసు వానిని రక్షించెడివాడే – కానీ వాడు అలా చేయలేదు. "యేసు బోధించుచుండినప్పుడు నేను ఆయన బోధలు వినియుండినట్లయితే, శరీరధారియైన తోటి మానవునితో మాటలాడినట్లు ఆయనతో నేను మాటలాడియుండినట్లయితే, నేను ఆయనయందు విశ్వాసముంచెడివాడనే" అని అనేక పర్యాయాలు చెప్పబడుచున్నది. ఈ దొంగకు ఈ అవకాశములన్నీ ఉండినవి, కానీ వాడు వాటిని పట్టించుకొనలేదు.

*మూడవదిగా, యేసు కృప మన నిమిత్తము మన జీవితములోని చివరిక్షణము వరకు కూడ పొడగించబడినదని మనము గుర్తించుచున్నాము.* స్పష్టంగా, ఆ నాడు సిలువవేయబడి పశ్చాత్తాపపడిన నేరస్థుడు యేసు తన రాజ్యముతో వచ్చునప్పుడు వానిని కూడ జ్ఞాపకము

చేసుకొనవలెనని ఆయనను మళ్లీ మళ్లీ మనవిచేశాడు. అందుకు యేసు, "నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాను" అని వానితో చెప్పినప్పుడు వాని వైపు చూచుటకు ఆయన తన తల త్రిప్పియుంటాడు (లూకా 23:43). ద్రాక్షాతోటలో పనిచేయుటకు చివరి నిమిషములలో (సాయంకాలము ఐదు గంటలకు, పనివేళ ముగుస్తుందనగా ఒక గంట ముందుగా) వెళ్లిన కూలివారిని గూర్చిన ఒక ఉపమానము యేసు చెప్పాడు. ఈ కూలివాండ్రు కూడా వారి కంటే ముందుగా వచ్చి దినమంతా పనిచేసినవారితో సమానంగా కూలి పొందుకొన్నారు (మత్తయి 20:14). యేసు సిలువ యొద్ద ఆయన ఏమి బోధించాడో దానినే అమలుపర్చాడు.

*పరలోక ప్రవేశ ద్వారము నొద్ద నిలువబడి లోనికివచ్చుచుండినవారిలో మొట్టమొదట యేసు ఆహ్వానించినవాడు పశ్చాత్తాపపడిన ఈ దొంగయే అయియుండును.* ఇతడు తన జీవిత కాలమందలి చివరి గడియల వరకు కూడా ఒక నేరస్థుడై యుండెను. ఇతనికి అనుగ్రహింపబడిన రక్షణ యేసు కృప యొక్క విశాలతను మరియు లోతును ఉదాహరణముగా తేటపర్చుచున్నది. ఆయన అనుగ్రహించు రక్షణ షరతులు విలక్షణమైనవి కావు గాని, ఏదిఏమైనా అవి అనూహ్యమైనవై యుండినవి. పెంతెకొస్తు దినమున సువార్త యుగము ఆరంభమైనది. రక్షింపబడగోరువారు సువార్తకు విధేయులు కావలసినదే అని అపొస్తలులు ప్రజలకు బోధించారు. మానవ చరిత్రలోని ఈ చివరి యుగములో, సువార్తకు విధేయులగుట ద్వారా ప్రజలు రక్షింపబడుచున్నారు. ఈ రెండవ నేరస్థుడు చేసినట్లుగా, మనము యేసును శరీరధారిగా చూచుచు "మమ్మును రక్షించండి" అని అడుగలేము. అట్లయినను, ఆయన సువార్త షరతుల మేరకు, అది చివరి నిమిషములోనైనా సరే, ఆయనకు విన్నవించుకొను ఏ యథార్థమైన ఆత్మనైనను యేసు స్వీకరించునని ఈ దొంగ మనకు గుర్తుచేయుచున్నాడు.

*నాల్గవదిగా, మన అత్యంత అంధకారమయమైన క్షణములు మన అత్యంత వెలుగునిచ్చు క్షణములై యుండగలవని ఈ సన్నివేశముచేత మనకు గుర్తుచేయబడెను.* ఒకరు మరణించునట్లు సిలువవేయబడుట ఒక భయంకరమైన విధానమై యుండినది. సిలువ మీద వ్రేలాడబడియుండుట ఒక మానవుడు అనుభవించగలిగియుండిన జీవితము యొక్క అత్యంత అంధకారమయమైన ముగింపై యుండునని ఏ ఒక్కరును వాదించలేదు. అది జనసమూహము యొక్క వింత ప్రవర్తనగల కళ్ల ముందే అనుభవింపబడిన, అవమానముల లోతులతోను, శరీరక వేదనలతోను మరియు మానసిక చిత్రహింసలతోను నిండియుంటుంది. ఏదిఏమైనా, ఈ నేరస్థుడు ఆ సమయంలో సిలువవేయబడక యుండినట్లయితే – అతడు యేసు ప్రక్కలో సిలువవేయబడక యుండినట్లయితే – అతడు రక్షింపబడియుండెడివాడేనా? అతడు దేవుని కుమారుడైన, యేసు ప్రక్కలోనే సిలువవేయబడునట్లు వానిని అక్కడికి తీసుకొనివచ్చినది భయంకరమైన ఆ గడియయే. పరదైసులో అతడు యేసు పాదములపైబడి, "నీవు నా ప్రక్కలో ఉండినందువలననే నా యొక్క అత్యంత అందకారమయమైన రాత్రి నాకు అత్యంత కాంతివంతమైన దినమై యుండినదని" బహిరంగముగా ప్రకటించియుంటాడు! మనము మన దృష్టిని యేసుపై నిలిపియుంచి, ఆయనయందే సంపూర్ణంగా విశ్వసించి, విధేయతతోను పట్టుదలతోను ఆయనను వెంబడించినట్లయితే, మనము ఘోరాతిఘోరమైన మన దినములను అత్యంత శ్రేష్ఠమైన దినములుగా మార్చుకొనవచ్చునని మనమందరము తెలిసికొనవలెను.

❖◆❖◆❖

*కలువరి గిరిపై ఒకడు పాపములో మరణించాడనియు, మరొకడు పాపమునకు మరణించాడనియు, ఒకరు పాపముల కొరకు మరణించారనియు చెప్పబడినది. ఈ నాడు నీవు పాపమునకు మరణించి, నీ పాపముల కొరకు మరణించిన వానిలో ప్రతి క్షణము జీవించగలుగుచుండుటనుబట్టి దేవునికి వందనములు.*

ఇమ్మానుయేలు రక్తము
*ఇంపైన యూటగు,*
*ఓ పాపి! యందు మున్గుము*
*పాపంబు పోవును.*

ఆ యూట మున్గి దొంగయు
*హా! శుద్ధుడాయెను;*
*నేనట్టి పాపి నిప్పుడు,*
*నేనందు మున్గుదు.*[1]

---

సూచన

[1]William Cowper, "There is a Fountain Filled with Blood" (www.ctsfw.edu/etext/hymnals/tlh/fountain.tlh; Internet, accessed 20 September 2007).